# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మార్చి 16 ఆదివారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 231

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





పసుపునకు 15వేలు మద్దతు ధర ఇవ్వాలి

## ఏపీ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌ను సవరిస్తూ నోటిఫికేషన్ జారీ

**అమరావతి:** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ఏపీ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌ను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 2018లో తీసుకొచ్చిన ఏపీ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌ను సవరిస్తున్నట్టు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ నోటిఫికేషన్ జారీ చేశారు. లిఫ్టులు, ఎస్కలేటర్ల ఉత్పత్తి, ఏర్పాటు లైసెన్సులను 15-21 రోజుల్లోగా జారీ చేసేలా సర్వీస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌లో మార్పులు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. పారిశ్రామిక, వాణిజ్య నిర్మాణాల్లో వినియోగించే లిఫ్టులు, ఎస్కలేటర్ల ఉత్పత్తి, బిగింపు, లైసెన్సుల జారీ, రెన్యువల్ తదితర అనుమతుల కోసం ఈ సవరణ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ అంశానికి సంబంధించిన బిల్లును ఇటీవలే ఏపీ శాసనసభ కూడా ఆమోదించింది.

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే కృష్ణా జలాలపై చర్చ పెడదాం

రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని

చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి

జర్నలిజం ముసుగులో విషసంస్కృతి

సమాజానికి చీడపురుగులా తయారైయ్యారు

ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా?

వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుంది

ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకుంటున్నాం

లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుంది

మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ స్టేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు పాటించలేదని విమర్శించారు. మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవమానించిందన్నారు. గవర్నర్ ప్రసంగం గాంధీభవన్‌లో కార్యకర్త ప్రసంగంలా ఉందని కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉండదని.

. తమ కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.

## బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

### జాకీ పెట్టిలేసినా బీఆర్ఎస్ లేవదు : బండిసంజయ్



**కరీంనగర్:** రాష్ట్రంలో పాలన అదుపు తప్పిదని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డిలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు.

ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయకముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

## ఓటర్-ఆధార్ కార్డు సీడింగ్‌పై సీఈసీ చర్చలు





**న్యూఢిల్లీ:** ఓటరు ఐడీల్లో జరిగిన అవకతవకల ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలన్న అంశంపై చీఫ్ ఎలక్షన్ కమీషనర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఎలక్టోరల్ డేటాలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టే ఆలోచనతో ఓటరు-ఆధార్ కార్డు సీడింగ్ గురించి చర్చించనున్నారు. అయితే వాలంటరీ పద్ధతిలో ఆధార్ డేటాబేస్‌తో ఓటరు ఐడీలను సీడింగ్ చేసే అవకాశం ఇప్పటికే ఉన్నది. కానీ అక్రమాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో.. ఈ ప్రక్రియను కచ్చితంగా పాటించే రీతిలో చర్యలు చేపడుతున్నారు. ఉడాయ్ సీఈవోను కూడా చీఫ్ ఎన్నికల అధి కారి ఈ అంశంపై కలవనున్నారు. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో .. ఓటరు రోల్స్‌లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీజేపీ ఓటర్ జాబితాలను మార్చేసినట్లు ఆమ్ ఆద్మీ ఆరోపించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీఐ తొలగించినట్లు కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

## రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు




## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు






## కృష్ణాజలాలపై చర్చకు సిద్ధమా?

కృష్ణాజలాలపై చర్చకు సిద్ధమా?

బీఆరెస్ మార్చురీలో ఉందని అన్నాను

కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం

కేసీఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యంతో బతకాలి

కేసీఆర్ ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి..

మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటాం

రైతు సమస్యలపై కేసీఆర్‌తో ఎప్పుడైనా చర్చకు సిద్ధం

ఆడ బిడ్డలకు స్వేచ్ఛ కల్పించాం

ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం

రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం..

200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..

5000 స్కూల్స్ ను బీఆరెస్ మూసివేసింది

1000 ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం

బతుకమ్మ చీరల పేరుతో దోపిడీ చేశారు


2లో


అందుకే బతుకమ్మ చీరలను రద్దు చేశాం
రోజా రొయ్యలపులుసు తినలేదా
కేసీఆర్..15నెలల్లో రెండుసార్లు హాజరు57లక్షల జీతం మాత్రం జమకేసీఆర్ గైర్హాజరుపై రేవంత్ మండిపాటుసభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచనరేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బీఆర్ఎస్ వాకౌట్‌గుత్తాసుఖేందర్ రెడ్డి తాతా మధుపై అసహనంగుత్తా తీరును తప్పుపట్టిన ఎమ్మెల్సీ కవిత

## భానుడు భగభగలు..

రోజురోజుకూ మండిపోతున్న ఎండలు

పలు జిల్లాల్లో 41 డిగ్రీల ఉష్ణోగ్రలు నమోదు




**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. భానుడు భగభగలతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రలు 41 డిగ్రీలు దాటుతున్నాయి. ఇవాళ, రేపు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాలు కీలక ప్రకటన విడుదల చేశాయి. ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని.. బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దిగువ ట్రోపోఆవరణములో ఆంధ్రప్రదేశ్ - యానాంలో ఆగ్నేయ, నైరుతి దిశగా దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి.ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ - యానాం:- శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :- శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. తెలంగాణలో కూడా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. శనివారం 8 జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యే చాన్స్ ఉంది.

వేగుచుక్క

# ఆచరణకు సాధ్యంకాని మోసపూరిత బడ్జెట్

**చెన్నై:** అచరణకు సాధ్యం కాని ప్రకటనలతో బడ్జెట్ అంతా మోసపూరితంగా వుందని, గతంలో తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకే కొత్తగా పేర్లు పెట్టి మసిపూసి మారేడు కాయ చేశారని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ధ్వజమెత్తారు. అసెంబ్లీలో శుక్రవారం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం అసెంబ్లీ బయట ఎడప్పాడి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్ధికశాఖా మంత్రి తంగం తెన్నరసు ఆచరణకు సాధ్యం కాని ప్రకటనలతో మాత్రమే బడ్జెట్ సరిపెట్టారన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ 95శాతం హామీలను నెరవేర్చినట్లు ప్రకటించారని, అయితే 40శాతం హామీలు ఇంకా అలాగే వున్నాయని విమర్శించారు. నీట్ రద్దు చేస్తామని, అందుకు సంబంధించిన రహస్యం తమ వద్ద వుందని పలు వేదికలపై ప్రకటించిన ఉపముఖ్యమంత్రి ఉదయనిధి తన మాట నిలబెట్టుకోకుండా విద్యార్ధులకు ద్రోహం తలపెట్టారన్నారు. ఉపాధి హామీ పథకాన్ని 150 రోజులుగా పెంచుతామన్న హామీ ఏమైందని ఈపీఎస్ ప్రశ్నించారు. గత 73ఏళ్ళలో రాష్ట్రప్రభుత్వం పొందిన అప్పు రూ.5లక్షల 18వేల కోట్లు మాత్రమేనని అయితే, డీఎంకే ప్రభుత్వం ఈ నాలుగేళ్ళలో రూ.3లక్షల



54వేల కోట్లు రుణం పొందిందని, దేశంలోనే అధిక రుణాలు పొందే రాష్ట్రంగా తమిళనాడు నిలిచిందని ఈపీఎస్ ఆరోపించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో వుంచుకుని రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో కొత్త పథకాలంటూ ఏమీ లేవన్నారు.

ప్రజలను విస్మరించిన బడ్జెట్
– టీవీకే నేత విజయ్

రాష్ట్రప్రజలను విస్మరించే విధంగా డీఎంకే ప్రభుత్వ బడ్జెట్ ఉందని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, నటుడు విజయ్ విమర్శించారు. కేవలం ప్రకటనలపైనే శ్రద్ధ చూపుతున్న డీఎంకే మోడల్ ప్రభుత్వం రహదారుల స్థితిగతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై బడ్జెట్‌లో ప్రకటించలేదన్నారు. కళాశాల విద్యార్ధులకు మాత్రమే లాప్‌టాప్?లు పంపిణీ చేస్తామన్న ప్రభుత్వం, ప్లస్‌వన్, ప్లస్‌టూ విద్యార్ధుల గురించి ప్రస్థావించలేదన్నారు. ఎన్నికల హామీలను గాలికి వదిలి, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను ఆకట్టుకునే విధంగా ఈ బడ్జెట్ వుందని విజయ్ వ్యాఖ్యానించారు.

ఇది ఎన్నికల బడ్జెట్...
కేంద్రమంత్రి ఎల్.మురుగన్

కేంద్రప్రభుత్వం నిధులిచ్చే పథకాలకు ముఖ్యమంత్రి స్టాలిన్ తన తండ్రి కరుణానిధి పేరు పెట్టినంత మాత్రాన అది డీఎంకే సాధించిన విజయమవుతుందా? అని కేంద్రమంత్రి ఎల్.మురుగన్ విమర్శించారు. వచ్చే సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 2026లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు అవకాశం లేనందున మధ్యంతర బడ్జెట్‌ను మాత్రమే ఈ డీఎంకే ప్రభుత్వం దాఖలు చేస్తుందని, అందువల్ల వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో లబ్దిపొందాలనే ఏకైక దృష్టితోనే ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం ఈ బడ్జెట్‌ను రూపొందించిందన్నారు. ఈ నాలుగేళ్ళలో 57వేలకు పైగా పోస్టులను భర్తీచేసినట్లు బడ్జెటలో ప్రకటించిన ప్రభుత్వం వచ్చే సంవత్సరం 40వేల ప్రభుత్వ పోస్టులను ఎలా భర్తీ చేస్తుందన్న వివరాలు బడ్జెట్‌లో లేవని కేంద్రమంత్రి ఎల్.మురుగన్ అన్నారు.

పసలేని బడ్జెట్
బీజేపీ ఫ్లోర్ లీడర్ నయినార్ నాగేంద్రన్

డీఎంకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో కొత్తగా అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి లేవని, ఇదో పసలేని బడ్జెట్ అని బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ నయినార్ నాగేంద్రన్ వ్యాఖ్యానించారు. టాస్మాక్ సంస్థలో

ఇటీవల తనిఖీలు నిర్వహించిన ఎన్‌ఫోర్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)

అధికారులు అందులో రూ.వెయ్యి కోట్ల మేర అవినీతి జరిగిందంటూ గురువారం ప్రకటించారని, అయితే ఎలాంటి అవినీతి జరగలేదని మంత్రి సెంథిల్‌బాలాజీ చెప్పడం హాసాస్పదంగా వుందన్నారు. ఈ అవినీతి గురించి చర్చించేందుకు అసెంబ్లీలో తమకు అవకాశం కల్పించాలంటూ స్పీకర్ అప్పావు వద్ద సావదాణ తీర్మానంకు సంబంధించి వినతిపత్రాన్ని తమ పార్టీ ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్ సమర్పించారని నాగేంద్రన్ తెలిపారు.

## భూ వివాదంతో బీజేపీ నేతను కాల్చి చంపిన పొరుగింటి వ్యక్తి

**నిందితుడిని హత్యచేసిన పోలీసులు**

**చండీగఢ్:**పొరుగింటికి చెందిన వ్యక్తి బీజేపీ నేతను కాల్చి చంపాడు. ఆయనను వెంబడించగా ఒక షాపులోకి వెళ్లాడు. అక్కడ గన్‌తో కాల్పులు జరిపి బీజేపీ నేతను హత్య చేశాడు. ఈ హత్యకు భూవివాదం కారణమని పోలీసులు తెలిపారు. బీజేపీ పాలిత హర్యానాలో ఈ సంఘటన జరిగింది. సోనిపట్‌కు చెందిన బీజేపీ నేత సురేంద్ర జవహర్, పొరుగింటికి చెందిన మోను బంధువుల నుంచి భూమిని కొనుగోలు చేశాడు. నాటి నుంచి భూమి విషయంలో వారిద్దరి మధ్య వివాదం నెలకొన్నది. ఈ నేపథ్యంలో ఆ భూమిలోకి అడుగుపెట్టవద్దని సురేంద్రను మోను హెచ్చరించాడు. కాగా, భూ వివాదాన్ని పరిష్కరించుకునేందుకు బీజేపీ నేత సురేంద్ర జవహర్ ప్రయత్నించాడు. శుక్రవారం రాత్రి ఆ భూమి వద్దకు ఆయన వెళ్లాడు. అయితే మోను దీనిపై ఆగ్రహించాడు. సురేంద్రపై గన్ ఎక్కుపెట్టడంతో ఆయన భయంతో అక్కడున్న ఒక షాపులోకి పరుగులు తీశాడు. మరోవైపు సురేంద్రను మోను వెంబడించాడు. షాపులోకి ప్రవేశించిన అతడ్ని అడ్డుకునేందుకు అక్కడున్న ముగ్గురు వ్యక్తులు ప్రయత్నించారు. అయినప్పటికీ చేతిలోని గన్‌తో సురేంద్ర తలపై

మోను కాల్పులు జరిపాడు. దీంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సురేంద్ర జవహర్ మృతదేహన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయనను హత్య చేసిన నిందితుడు మోనును శనివారం ఉదయం అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### సెంట్రల్ యూనివర్సిటీ భూములు విక్రయిస్తే ఊరుకోం : ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్:** సెంట్రల్ యూనివర్సిటీ భూములను విక్రయిస్తే అడ్డుకుంటామని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం నిర్వహించే వేలంలో ఎవరూ పాల్గొనవద్దని, ఆ భూములను కొనుగోలు చేస్తే అందులో అడుగుపెట్టనీయబోమన్నారు. భూముల విక్రయంపై ప్రధాని మోదీకి ఫిర్యాదు చేస్తామన్నారు. భూముల విక్రయాలను ఆపకపోతే ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాచిగూడలోని ఓ హోటల్‌లో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. గచ్చిబౌలిలో సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూమిని అమ్మడానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, ఓయూ జేఏసీ చైర్మన్ రాజు, బీసీ సంఘాల నేతలు కోల జనార్దన్, నందగోపాల్, ఉదయ్, చెరుకు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా సుఖేందర్‌రెడ్డి అసహనం

**హైదరాబాద్:** శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం సభలో అసహనం ప్రదర్శించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై కోపాన్ని చూపించారు. 'ఏందయ్యా నీ లొల్లి.. రోజూ న్యూసెన్స్ చేస్తున్నావ్..' అంటూ గద్దింపు ధోరణిలో మాట్లాడారు. సాటి సభ్యుల ముందు తాతా మధును అగౌరవపరిచారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీరును బీఆర్‌ఎస్ పార్టీ తప్పుపట్టింది. సభలో ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి తమ సభ్యుడిని ఉద్దేశించి న్యూసెన్స్ అనే పదం వాడటం కరెక్టు కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీనిపై ఆమె మండలిలో మాట్లాడుతూ.. సభలో మా సభ్యుడిని ఉద్దేశించి మీరు న్యూసెన్స్ అనే పదం వాడారని, తాను మీకు చెప్పేందుకు పెద్దదాన్ని కాదని, ఆ పదాన్ని దయచేసి రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. కాగా, మండలి ఛైర్మన్ వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు మీడియా సమావేశం పెట్టనున్నట్లు తెలిసింది. మీడియా సమావేశం పెట్టి స్పీకర్ తీరును విమర్శించనున్నట్లు సమాచారం.

### అబద్ధాలతో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : పల్లా రాజేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వం రైతు రుణమాఫీపై అబద్ధాలు చెబుతోందని రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. అక్కడ 100 శాతం రుణమాఫీ చేసినం, ఇక్కడ 100 శాతం రుణమాఫీ చేసినం అని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని, తన జనగామ నియోజకవర్గంలో మాత్రం ఎక్కడా 100 శాతం రుణమాఫీ కాలేదని చెప్పారు. తన నియోజకవర్గంలో మొత్తం 127 గ్రామాలు ఉన్నాయని, ఆ 127 గ్రామాల్లో ఏ ఒక్క గ్రామంలో 100 శాతం రుణమాఫీ కాలేదని అన్నారు. తన నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో అయినా సరే 100 శాతం రుణమాఫీ జరిగినట్లుగా ప్రభుత్వం నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి శపథం చేశారు. అంతేకాదు తాను తన ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని అన్నారు. వంద శాతం రుణమాఫీ చేశామని అబద్ధాలు చెప్పకుండా.. ఇంకా రుణాలు మాఫీ కాని రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగా విద్యాశాఖలో డ్రాపౌట్స్ పెరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్ 15 నెలల పాలనలో 2 లక్షల డ్రాపౌట్స్ నమోదయ్యాయని చెప్పారు. విద్యాసంస్థలకు నిధుల కేటాయింపులో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

## బాల్కొండలో రైతులకు రుణమాఫీ కాలేదు : వేముల


హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరుగుతోంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించిన చర్చలో పాల్గొన్న బీఆర్‌ఎస్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. ప్రభుత్వం చెబుతున్నట్టుగా రాష్ట్రంలో ఎక్కడా పూర్తి రుణమాఫీ కాలేదని అన్నారు. దీనికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ తాము పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశామని, లెక్కలతో సహా వెల్లడిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం అంశాన్ని భట్టి ప్రస్తావించారు. బాల్కొండలో కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యిందన్నారు. దీనిపై బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తన నియోకవర్గంలో మొత్తం 51 వేల మంది రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉంటే కేవలం 20 వేల మందికే రుణాలు మాఫీ చేశారని చెప్పారు. ఇంకా 31 వేల మందికి రుణమాఫీ కాలేదని అన్నారు. అంతేగాక బీఆర్‌ఎస్ హయాంలో రెండు విడతల్లో చేసిన రుణమాఫీ కంటే ఇప్పటి కాంగ్రెస్ సర్కారు చేసిన రుణమాఫీ చాలా తక్కువగా ఉందని విమర్శించారు. నేను చెప్పింది అవాస్తవమైతే చర్చకు ఇచ్చే సమాధానంలో ఆ విషయాన్ని ప్రస్తావించాలని అన్నారు. రుణమాఫీ అంశంపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడంతో కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. మీ హయాంలో ఏం చేశారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ తీరును వేముల ఎద్దేవా చేశారు. మేం ఏం చేశామనేది గతమని, మీరేం చేస్తున్నారో చెబుతుంటే మా మీద ఏడవడం దేనికని ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చి 17 నెలలు పూర్తయ్యిందని, 17 నెలలుగా మా మీద ఏడుస్తూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు ఏడుస్తారని..? వ్యంగ్యంగా ప్రశ్నించారు.

## కృష్ణాజలాలపై చర్చకు సిద్ధమా?

హైదరాబాద్: గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి చాలా అంశాలపై స్పందించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను ఓడించిన ప్రజలే తప్పు చేశారని బీఅరెస్ నేతలు అంటున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజలను తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు వాళ్ల స్టేచర్‌పైన ఉన్న ఆలోచన తెలంగాణ ఫ్యూచర్ పైన లేదా అని నిలదీశారు.ప్రజలు ఇచ్చిన తీర్పుతో బీఆరెస్ మార్చురీలో ఉందని తాను మాట్లాడినట్టు వివరణ ఇచ్చారు. దాన్ని కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మాటలు కేసీఆర్‌ను అనేంత కుంచిత బుద్ధి తనకు లేదన్నారు. కేసీఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యంతో బతకాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కేసీఆర్ ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి.. మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటామని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ సభలో ఉండి వారి అనుభవంతో సూచనలు ఇస్తే వాటిని తీసుకోవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు రేవంత్. నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పుకుంటున్నవాళ్ళు పదేళ్లలో ఎందుకు ఉద్యోగాలను భర్తీ చేయలేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలోనే 57,924 ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. వాళ్ల హయాంలో 22.9 శాతం ఉన్న నిరుద్యోగ సమస్యను %ఔ% 18.1 శాతానికి తగ్గించిన చరిత్ర తమదని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్ని యూనివర్శిటీ వీసీల నియామకం సామాజిక వర్గాల వారిగా ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేశామన్నారు. వీసీ లిస్టు తీద్దాం.. మేం సామాజిక న్యాయం చేసింది నిజమో కాదో చూద్దామన్నారు. విలాసవంతమైన జీవితాలకు భంగం కలిగించానని వాళ్లకు కోపం ఉండొచ్చన్నారు రేవంత్. కానీ కుల దురహంకారం ప్రదర్శించడం న్యాయమా? అని ప్రశ్నించారు. గవర్నర్, స్పీకర్‌లను గౌరవించరు%ఔ% ఏకవచనంతో సంభోదిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని సమర్థించుకుంటూ ధర్నాలు చేస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు.. దావత్‌లు ఇచ్చే దోస్తులేనా బీఆరెస్‌కు కావాల్సిందీ అని నిలదీశారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి బీఆరెస్‌కు పట్టదా అని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై కేసీఆర్‌తో ఎపుడైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో మహిళలు ఇంటిబిడ్డగా తనను చూసుకుంటున్నారని అన్నారు. ఆడ బిడ్డలకు స్వేచ్ఛ కల్పించాలని ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. "రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 5000 స్కూల్స్ ను బీఆరెస్ మూసివేసింది. స్కూల్ యూనిఫాంలు కుట్టే బాధ్యత మహిళా సంఘాకు ఇచ్చాం. 1000 ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం. 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే బాధ్యత మహిళా సంఘాలకు ఇచ్చాము." అనితెలిపారు. బతుకమ్మ చీరల పేరుతో దోపిడీ చేశారని వాటిని రద్దు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చీరలు ఇస్తున్నామని వెల్లడించారు. కోటి 30 లక్షల చీరలు నేతన్నలకు ఆర్డర్ ఇచ్చామని వివరించారు. ఒక భావోద్వేగంతో తెలంగాణను అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. నేను ఏదైనా తప్పు చేస్తే .. కేసీఆర్, బీఆర్ఎస్ క్షమాపణ చెప్పేందుకు నేను రెడీ అన్నారు. మీరు స్ట్రెచర్ గురించి మాట్లాడుతున్నారు.. మీకు స్టేట్ ఫ్యూచర్ అవసరం లేదున్నట్టు ప్రవర్తిస్తున్నారు. మార్చురీ అనే పదం %దీ=వా% పార్టీని అన్నాను...కెసిఆర్ ను కాదు అని స్పష్టం చేశారు. కెసిఆర్ కుర్చీని నాలుగుకోట్ల మంది గుంజుకుని నాకు ఇచ్చారు.. ఇప్పుడు కెసిఆర్ తో ఉందేమిటి? కెసిఆర్ ఎల్లప్పుడు ఆయుర్ అనారోగ్యాలతో ఉండాలని రేవంత్ ఆకాక్షించారు. నిండు నూరేళ్లు కెసిఆర్ ప్రతిపక్షంలో ఉండాలి. నేను ఇక్కడే ఉండాలి. అప్పట్లో ఏపీ మినిస్టర్ రోజా చేసిన రొయ్యల పులుసు తిన్నది కెసిఆర్ కాదా? రాయలసీమ లను రత్నాల సీమ చేసింది కెసిఆర్ కాదా ? రొయ్యల పులుసు తిని.. పాలమూరు ఎంపీగా చేసిన మాకు ఎండబెడతావా? ఇదా మీ.. నీతి జాతి.? కమిషన్ లకు అమ్ముడుపోకుండా జూరాల నుండి కృష్ణా నీళ్లు తీసుకుంటే%ఔ% ఇప్పుడు ఏపీ మన ముందు మోకరిల్లేదన్నారు. మొత్తంగా తెలంగాణను అందినకాడికి దోచుకొన్న తండ్రి, కొడుకు,అల్లుడు లు పైశాచికానందం పడుతున్నారు. రాష్ట్రంలో విషాదం అయ్యితే చాలు వారు అంతులేని ఆనంద పడుతున్నారు.

15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్న ఏకైక ప్రతిపక్షనేత కెసిఆర్ అని సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం చెబుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరని అన్నారు. . రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.

## పసుపునకు 15వేలు మద్దతు ధర ఇవ్వాలి



**హైదరాబాద్:** పసుపు రైతులకు రూ.15వేల కనీస మద్దతు ధర ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనమండలి వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. చాన్నాళ్లుగా పసుపు రైతులు ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని, పసుపు రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశంపై కేంద్రం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. తెలంగాణలోని పసుపు రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పసుపు రైతులకు కనీస మద్ద ధర 15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నదని, కానీ ఆ పార్టీ పసుపు రైతుల్ని మోసం చేసినట్లు కవిత ఆరోపించారు.



## మేము వ్యతిరేకించేది హిందీని కాదు..

చెన్నై: తమిళనాడు ఎప్పుడూ హిందీని వ్యతిరేకించినట్టు కాదని, మేము వ్యతిరేకించేది ప్రజలపై హిందీ లేదా మరే ఇతర భాషను బలవంతంగా రుద్దొద్దని డాక్టర్ హఫీజుల్లా అన్నారు. తమిళనాడు సుదీర్ఘ కాలంగా హిందీకి బలవంతపు ప్రాధాన్యత ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో భాషా విధానం, విద్యలో ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతను ప్రోత్సహించేందుకు డీఎంకే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా కేంద్రం హిందీని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తోందని, అయితే తాము దీన్ని నిరంతరం వ్యతిరేకిస్తున్నామని ఆయన చెప్పారు. హిందీని స్వేచ్ఛగా నేర్చుకోవాలనుకునే వారికి ఎలాంటి అభ్యంతరం లేదని, ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ క్రమంలో తమిళనాడు భాషా విధానంపై పవన్ కల్యాణ్‌కు సరైన అవగాహన లేనట్లు ఉందన్నారు. తమిళ సినిమాలు హిందీలోకి డబ్ చేయడం వాణిజ్య ప్రయోజనాల కోసం మాత్రమేనని డీఎంకే నాయకులు అన్నారు. మూవీలు డబ్బింగ్ చేయడం ఒక వ్యాపార నిర్ణయం. కానీ భాషా విధానం ఒక సామాజిక, రాజకీయ అంశం. వీటిని కలిపి చూడటం తగదని హఫీజుల్లా స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇష్టంతో హిందీ నేర్చుకోవాలనుకుంటే వారికి ఎలాంటి అడ్డంకులు లేవన్నారు. కానీ, ప్రభుత్వం అనుసరించాల్సిన భాషా విధానం వేరుగా ఉంటుందని డీఎంకే తెలిపింది. సీనియర్ డీఎంకే నాయకుడు టికెఎస్ ఎలంగోవన్ మాట్లాడుతూ తమిళనాడు భాషా విధానం చాలా కాలంగా స్థిరంగా ఉందని చెప్పారు. 1938 నుంచే తమిళనాడు హిందీకి వ్యతిరేకంగా పోరాడుతోంది. 1968లో ద్విభాషా విధానం అమలులోకి వచ్చింది. పవన్ కళ్యాణ్ అప్పటికీ జన్మించలేదు కూడా. తమిళనాడు భాషా విధానంపై ఆయనకు అవగాహన ఉండకపోవచ్చని ఎలంగోవన్ వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ ఇటీవల తమిళనాడు రాజకీయ నాయకులపై విమర్శిస్తూ, తమిళ సినిమాలు వాణిజ్య ప్రయోజనాల కోసం హిందీలోకి డబ్ చేయించుకోవడం అర్థం అయితే, అదే హిందీని వ్యతిరేకించడమంటే ఏంటని ప్రశ్నించారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంతో డీఎంకే, ఇతర తమిళ రాజకీయ నేతలు తీవ్రంగా స్పందించారు.

## రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్:** బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని హెచ్చరించారు. లేదా నేను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. రంజాన్ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. యూపీ తరహాలో తెలంగాణలో కూడా జమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్య నాథ్ మాటలకు అసదుద్దీన్ ఓవైసీకి కౌంటర్ ఇచ్చారు. నిన్న హోలీ ప్రశాంతంగా జరగకుడదని అసద్దుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని ధ్వజమెత్తారు. కమ్యూనల్ వయొలెన్స్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని అసదుద్దీన్ ఒవైసీ చూస్తున్నారని రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసదుద్దీన్ ఒవైసీ మెంటల్ అయిపోయిండు.. రేవంత్ రెడ్డి గారు మీ కొత్త దోస్తులకు మెంటల్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేపియండి' అని రాజాసింగ్ సెటైర్లు గుప్పించారు.

### కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు

**హైదరాబాద్:** కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు.

# నవీన ఆవిష్కరణలకు మూలము గణితశాస్త్రము.

## - సత్యశోధక్ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.





**వేగుచుక్క న్యూస్, సిరికొండ, మార్చి 15:**

మానవ జీవితం లెక్కలతో ముడిపడి ఉందని, పుట్టుక మొదలు కడ వరకు గణితమే మనిషి జీవితమని, విద్యార్థుల మానసిక క్రమశిక్షణను, దృఢత్వాన్ని ప్రోత్సహిస్తూ ఆధునిక సాంకేతిక పోటీ ప్రపంచంలో నవీన ఆవిష్కరణలకు మూలము గణితశాస్త్రమని సత్యశోధక్ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. అంతర్జాతీయ గణిత దినోత్సవం, పై (జూ) దినోత్సవాన్ని(మార్చ్,14) ను శనివారం సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులు 3.14 మరియు పై (జూ) ఆకృతిలో కూర్చొని గణితశాస్త్ర ఆకాంక్షను తెలియపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, గణితశాస్త్రంలో ప్రముఖ స్థానాన్ని కలిగి ఉండే వివిధ భావనలలో ఒకటి పై (జూ) అని, వృత్తం యొక్క చుట్టుకొలత దాని వ్యాసం యొక్క గణిత నిష్పత్తి అని అన్నారు. వృత్తం యొక్క వైశాల్యాన్ని గణించడంలో ఇది ముఖ్యమైన స్థిరాంకమని, దీని విలువ 3.14159 అని అందువలన మార్చ్ 14న పై (జూ) మరియు అంతర్జాతీయ గణిత దినోత్సవం జరుపుతారన్నారు. గణితశాస్త్ర ప్రాముఖ్యత గుర్తించి ప్రోత్సహించుటకు మేధావులు, గణిత ఔత్సహికులు చేస్తున్నా కృషి వేల కట్టలేదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పై విలువ వంద దాశాంశాల వరకు లెక్కించి తెలుపు పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందించడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీ సాయి చైతన్యని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 15:**



జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సాయి చైతన్యను నిజామాబాదు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపారు.
నిజామాబాదు జిల్లాలో లా అండ్ ఆర్డర్ అదుపు చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా జరుగుతున్నా డ్రగ్స్, గంజాయి, మారకద్రవ్యల పైన ఉక్కు పాదం మోపి యువతను వాటి బారిన పడకుండా రక్షించాలని అన్నారు, మారకద్రవ్యల పైన పోలీస్ శాఖ వారు కళాశాల విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నగరంలో వరుస దొంగతనాలు చైన్ స్నాచింగ్, ఆటో, బైక్ దొంగతనాలు అరికట్టి ప్రజలకు రక్షణగా నిలవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య, ఫుట్ పాత్ కబ్జాలు, అక్రమ భూ కబ్జాలపై ప్రతేక ద్రుష్టి పెట్టాలని కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోని సామాన్య ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. జిల్లా అభివృద్ధి, లా అండ్ ఆర్డర్ కాపాడటంలో పోలీస్ శాఖ వారు తీసుకునే ప్రతి అంశంలో ఎమ్మెల్యేగా తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేసారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి.

## - అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్.




**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మార్చి 15 :**

వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం సంబంధిత శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పౌర సరఫరాల శాఖ, సివిల్ సప్లైస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలను తెలియజేస్తూ, చట్ట పరిధిలో ఎలాంటి సేవలు పొందవచ్చు, వస్తు, సేవలలో మోసాలు ఎదురైనప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయాలి తదితర అంశాలపై వినియోగదారులను చైతన్యపర్చే కార్య క్రమాలు నిర్వహించాలని వినియోగదా రుల సంఘాలకు సూచించారు. వస్తువుల నాణ్యత, వాటి ప్రమాణాల గుర్తింపు తదితర అంశాలపై వినియోగదారులకు అవగాహన ఉన్నప్పుడే, నాసిరకం, నాణ్యతా లోపాలను గుర్తించి తమ హక్కుల కోసం ఫిర్యాధు చేయగల్గుతారని అన్నారు. వినియోగదా రుడు తన హక్కులు, బాధ్యతలను తెలుసుకున్నప్పుడే నాణ్యమైన వస్తువులు, సంతృప్తికర సేవలు పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఒకవేళ ఏదైనా సందర్భంలో మోసాలకు గురైతే న్యాయం పొందేందుకు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు దోహదపడతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు వినియోగ దారులకు వారి హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. నేటి రోజుల్లో అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నాణ్యమైన వస్తువులు, సేవలను గుర్తించేందుకు గల అవకాశాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో "ఫైవ్ స్టార్" ఫైనాన్స్ వేధింపులు.

### ఇంటిని వేలం వేస్తామని హెచ్చరికలు.మద్దికుంట గ్రామనికి చెందిన చిదుర విఠల్ గుండెపోటుతో మృతి.



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, మార్చి 15:**

ఇంటి రుణం తీసుకున్నవ్యక్తిని ఫైవ్ స్టార్ ఫైనాన్స్ సంస్థ ఉద్యోగులు వేధించడంతో సదరు వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామనికి చెందిన చిదుర విఠల్, ఫైవ్ స్టార్ ఫైనాన్స్ లో ఏడేళ్ల క్రితం రూ.7లక్షల రుణం తీసుకున్నాడు. అయితే డబ్బుల విషయంలో ఫైనాన్స్ ఉద్యోగులు తరచూ వేధిస్తుండడంతో విఠల్ తీవ్ర మానసిక ఒత్తిడికి గుయ్యాడు. నాలుగైదు రోజుల క్రితం విఠల్ ఇంటికి వచ్చిన ఫైనాన్స్ ఉద్యోగులు డబ్బులు చెల్లించకపోతే ఇంటిని వేలం వేస్తామని పక్కింటి వారికి చెప్పి వెళ్లిపోయారు. విషయం తెలిసి విఠల్ మరింత ఒత్తిడికి గురికావడంతో గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు అతడిని వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడు. విఠల్ ఏడేళ్ల క్రితం రూ.7లక్షల రుణం తీసుకుంటే ఇంకా రూ.9లక్షలు కట్టాల్సి ఉందని ఫైనాన్స్ ఉద్యోగులు వేధిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు. లోన్ తీసుకున్న వారికి కనీసం ఇన్సురెన్స్ చేయించడం లేదని, వడ్డీ, చక్రవడ్డీ, బారువడ్డీ కలిపి వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఫైవ్ స్టార్ ఫైనాన్స్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రజల జీవితాలను ముందు చదువుదాం.

**పుస్తకాలను తర్వాత చదువుదాం.**
**ప్రముఖ కవి, రచయిత హెచ్ఆర్ కె.**
**అమెరికా ఆధిపత్యం కోసమే దేశాల మధ్య యుద్దాలు సృష్టిస్తుందని వెల్లడి.**
**ఘనంగా గొర్రెపాటి మాధవరావు పుస్తక పరిచయ సభ.**





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 15:**

ప్రజల జీవితాలను ముందు చదువుదాం.. పుస్తకాలను తర్వాత చదువుదాం అన్న ప్రముఖ న్యాయవాది, హక్కుల నేత గొర్రెపాటి ఆశయాలు గొప్పవని ప్రముఖ కవి, రచయిత హెచ్ఆర్ కె అన్నారు. గొర్రెపాటి మాధవరావు పుస్తక పరిచయ సభ శనివారం సాయంత్రం కోటగల్లి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టు ((గ్రంథాలయం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పరిచయ సభ నిర్వహణ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టి, సీనియర్ న్యాయవాది వి. సంగం అధ్యక్షతన నిర్వహించారు.
ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, రచయిత హెచ్ ఆర్కే మాట్లాడుతూ, హైదరాబాద్ లో లా చదువుతున్నప్పుడు... ఎప్పుడు బయట ఉంటావు ఉద్యమంలో, ఎప్పుడు లా పుస్తకాలు చదువుతావు అని మాధవరావును అడిగితే "పుస్తకాలది ఏముంది ఎప్పుడైనా చదవొచ్చు కానీ ముందు ప్రజల జీవితాలను చదువుదాం" అన్న అని అనేవారు అని గుర్తు చేసుకున్నారు. ఐక్యత ఘర్షణ లేనిది ఏ ఉద్యమం ఉండదు అని ఇద్దరం అనుకునే వాళ్ళం, అదే వాస్తవం విప్లవ ఉద్యమంలో ఇవి లేకుండా సజీవంగా ఉండలేవు అన్నారు. మాధవ రావు ప్రజల పట్ల ఎంత నిబద్ధత గల వ్యక్తి అంటే తను తీసుకున్న నిర్ణయం (అంశాల) పట్ల ఎంతో కమిట్మెంట్ తో చివరి వరకు నిలబడే వ్యక్తి అని కొనియాడారు. ఆయన దేశంలోనే ఒక కేసు ద్వారా సంచలనం కలిగించిచర్చను తీసుకు వచ్చిన వ్యక్తి మాధవ రావు అన్నారు. న్యాయవాదిగా, హక్కుల కార్యకర్త గా ఒక సామాన్య వ్యక్తిగా ఉండే వారు అని తెలిపారు. ఆయన మరణం ప్రజలకు తీరని లోటని అన్నారు.
రష్యా ఉక్రెయిన్ రెండు దేశాల యుద్ధం కాదు, అది కేవలం అమెరికా చేయిస్తున్న ఆధిపత్య కుట్ర అని, దాని ప్రయోజనాలు దానికి ఉన్నాయనీ అన్నారు. ప్రపంచంలో చాలా దేశాల్లో రెండు దేశాల మధ్య గొడవలు జరుగుతున్నాయి అంటే అది అమెరికా ఆధిపత్యం కోసం ఆ దేశం పై ఆధార పడటానికి, ఆ దేశాల్లో ఉన్న సహజ సంపద, చమురు, ఖనిజాలు దోచుకోవడానికి, ఆయుధాలు అమ్ముకోవడానికే అన్నారు. ఎలాన్ మాస్క్ కు ట్రంప్ బానిస, ట్రంప్ కు మోడీ బానిస, మోడీకి చంద్రబాబు, రేవంత్ రెడ్డి బానిస అని దాని కోసమే పని చేస్తారు కానీ ప్రజా ప్రయోజనాల కోసం కాదని అది అంత బూటకం అన్నారు.

**శాతవాహన యునివర్శిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి మాట్లాడుతూ..**
విధానాల పరంగా అభిప్రాయాలు చెప్పడంలో మాధవ రావు నిక్కచ్చిగా, నిర్మోహమాటంగా మాట్లాడేవారు అని అన్నారు. హక్కుల రంగంలో తనది చెరగని ముద్ర వేసుకున్నరని గుర్తు చేశారు.

**పొద్దు దినపత్రిక మాజీ సంపాదకులు బైస రామదాసు మాట్లాడుతూ..**
విజ్ఞాన భాండాగారం మాధవ రావు అని, అలాంటి వ్యక్తి ఒక గ్రంథాలయాన్ని నడిపించడం లో కృషి చాలా గొప్పది అన్నారు. శ్రామికుల కాలనీలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి ఉచితంగా చదువుకోవడానికి దోహదపడటం చిన్న విషయం కాదన్నారు. ఈ సభలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టి ఆకుల పాపయ్య, తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పిట్ల సరిత లు ప్రసంగించారు.

# మరో వారం రోజుల్లో ఐపిఎల్

### వేసవిలో మజా ఇవ్వనున్న టోర్నీ

**ముంబై:** క్రికెట్‌లో మరో మజా గేమ్ ప్రారంభం కాబోతుంది. ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా కైవసం చేసుకోవడంతో క్రికెట్ అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ఈ క్రమంలో
ఐపిఎల్‌కు తెరలేవనుంది. అభిమానులు ఎంతో అతృతతో ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపిఎల్ సీజన్ 2025కి మార్చి 22న ప్రారంభం కానుంది. మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్ తో మెగా టోర్నీకి తెరపడుతుంది. ఈసారి కూడా పది జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య మార్చి 23న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభమవుతోంది. ఈ సారి అన్ని జట్లు ట్రోఫీపై కన్నేశాయి. కిందటిసారి రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా ఛాంపియన్‌గా నిలవాలనే పట్టుదలతో ఉంది. కోల్‌కతా కూడా టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో పోరుకు సిద్ధమైంది. ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. రహానె సారథిగా రావడంతో జట్టు ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు జట్టులో కొదవలేదు. ఇలా బరిలో ఉన్న పది జట్లలో కూడా ప్రతిభావంతులైన క్రికెటర్లు ఉండడంతో మెగా టోర్నమెంట్ ఆసక్తికరంగా సాగడం ఖాయం. ఇక ఆరంభం నుంచి టోర్నమెంట్‌లో ఆడుతున్నా ఒక్కసారి కూడా ట్రోఫీని సాధించడంలో విఫలమవుతూ వస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తున్నాయి. మూడు జట్లు కూడా కొత్త కెప్టెన్ల సారథ్యంలో బరిలోకి దిగుతున్నాయి. ఢిల్లీ అక్షర్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించుకుంది. పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఇక బెంగళూరు సారథిగా రజత్ పటిదార్ ఎంపికయ్యారు. కొత్త కెప్టెన్ల సారథ్యంలో ట్రోఫీని గెలుచుకోవాలని ఈ మూడు జట్లు తహతహలాడు తున్నాయి. ఇక ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా కొత్త సారథిని ఎంపిక చేసింది. ఈసారి అజింక్య రహానె కోల్‌కతా టీమ్ కెప్టెన్సీ బాధ్యతలను చేపట్టనున్నాడు. కిందటి సీజన్‌లో సారథిగా ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రిటేన్ చేసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో అతను వేలం పాటలో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఎంపికయ్యాడు. పంజాబ్ టీమ్ భారీ మొత్తాన్ని వెచ్చించి శ్రేయస్‌ను సొంతం చేసుకుంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ కూడా భారీ ఆశలతో కనిపిస్తోంది. మెగా వేలం పాటలో రిషబ్ పంత్ భారీ మొత్తాన్ని వెచ్చించి సొంతం చేసుకుంది. అనుకున్నట్టే రిషబ్‌కే సారథ్య బాధ్యతలను అప్పగించింది. అతని కెప్టెన్సీలో లక్నో తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. గుజరాత్ టైటాన్స్ కూడా భారీ ఆశలతో పోరుకు సిద్ధమైంది. ఈసారి కూడా శు భ్‌మన్ గిల్ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రషీద్ ఖాన్, ÷-లగెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, జోస్ బట్లర్ వంటి టి20 స్పెషలిస్ట్‌లు జట్టులో ఉన్నారు. మాజీ ఛాంపియన్‌లు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లు కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు. ఈసారి ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో రెండు జట్లు కనిపిస్తున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా టైటిల్‌పై కన్నేసింది.



# సునీతా విలియమ్స్‌కు లైన్ క్లీచర్ రోదసీలోకి దూసుకెళ్లిన ఫాల్కన్

**వాషింగ్టన్:** మూడోసారి రోదసీలోకి వెళ్లి అంతరిక్షకేంద్రంలోనే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ త్వరలోనే భూమ్మీద కాలుమోపే దిశగా అడుగులు పడ్డాయి. నాసా-స్పేస్ ఎక్స్‌లు తాజాగా క్రూ-10 మిషన్‌ను చేపట్టాయి. నలుగురు వ్యోమగాములతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 4.33 గంటలకు కెన్నడీ స్పేస్‌సెంటర్ నుంచి నింగిలోకి తీసుకెళ్లింది. దాదాపు తొమ్మిది నెలలుగా సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌అంతరిక్ష కేంద్రం లోనే ఉంటున్న విషయం తెలిసిందే. వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు మూడు రోజుల క్రితం క్రూ-10 మిషన్ ను చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే చివరి నిమిషంలో సాంకేతిక కారణాలతో ఆ ప్రయోగాన్ని నిలిపేశారు. తాజాగా వారిని తీసుకొచ్చేందుకు మళ్లీ ప్రయోగం చేపట్టారు. డ్రాగన్ క్యాప్సుల్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన వారిలో అన్నె మె÷-లకెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్ వ్యోమగాములు ఉన్నారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో ఐఎస్ఎస్‌కు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లు చేరుకున్నారు. స్టార్‌లైనర్‌లో సమస్యలు తలెత్తడంతో వారు లేకుండానే అది భూమిపైకి చేరింది. దీంతో వారిని తీసుకురావడానికి పలు అవాంతరాల దాదాపు తొమ్మిది నెలల తర్వాత నలుగురు వ్యోమగాములను ఐఎస్ఎస్‌కు పంపించారు.

వేగుచుక్క



# సోషల్ మీడియాలో తమిళ తంబీలతో తగ్గేదేలే

ఇప్పుడు ఎక్కడ చూసినా పాన్ ఇండియా సినిమాలే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్టార్ హీరోలంతా పాన్ ఇండియా సినిమాలే చేస్తున్నారు. కానీ ఒకప్పుడు ఎక్కడ ఏ సినిమా హిట్ అయినా వెంటనే హక్కులు కొనుక్కొని వేరే ఇండస్ట్రీ వాళ్లు రీమేక్ చేసేవారు. అలా కోలీవుడ్-టాలీవుడ్ మధ్య ఎన్నో సినిమాలు రీమేక్ అయ్యాయి. అయితే అప్పటి సినిమాలపై సోషల్ మీడియాలో అప్పుడప్పుడూ ఫ్యాన్ వార్ జరుగుతూ ఉంటుంది. తాజాగా వెంకటేష్ 'ఆడవారి మటలకి అర్థాలే వేరులే' చిత్రంపై కోలీవుడ్ ఫ్యాన్స్ ట్రోల్స్ చేస్తున్నారు.

ఫ్యామిలీ ఆడియన్స్‌లో విపరీతమైన ఫాలోయింగ్ ఉన్న హీరో వెంకటేష్. అప్పుడెప్పుడో వచ్చిన 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు' నుంచి ఇటీవల వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం వరకూ ఆయన చేసిన ఫ్యామిలీ సినిమాల లిస్ట్ చాలా పెద్దది. అయితే ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్‌లో ఆయన చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించింది. ముఖ్యంగా సెంటిమెంట్ పండించడంలో వెంకటేష్ దిట్ట అన్న విషయం తెలిసిందే.

అసలు 'రాజా' సినిమా క్లైమాక్స్ని ఎన్ని సార్లు చూసినా ఎమోషనల్ కాకుండా ఉండలేం. అంతలా తన నటనతో కట్టిపడేశారు వెంకీ. అలానే వెంకటేష్ కెరీర్‌లో 'ఆడవారి మాటలకి అర్థాలే వేరులే' చిత్రానికి కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. సెల్వ రాఘవన్ తెరకెక్కించిన ఈ చిత్రంలో వెంకీ సరసన త్రిష నటించింది. అప్పట్లో ఈ సినిమా సూపర్ హిట్ అయింది. ఈ చిత్రంలో పాటలు, వెంకటేష్ కామెడీ, అలానే సెంటిమెంట్ సీన్లలో నటన ఎవర్‌గ్రీన్ అనేలా ఉంటాయి.

అయితే 2007లో రిలీజైన ఈ చిత్రాన్ని ఏడాది తర్వాత ధనుష్ తమిళ్‌లో రీమేక్ చేశారు. 'యారాడి నీ మోహిని' పేరుతో వచ్చిన ఈ రీమేక్‌లో నయనతార హీరోయిన్‌గా నటించింది. అక్కడ కూడా ఈ సినిమా సూపర్ హిట్ అయింది. అయితే సోషల్ మీడియాలో తాజాగా కొంతమంది ధనుష్ ఫ్యాన్స్ యారాడి నీ మోహిని సినిమాలో ఎమోషనల్ సీన్లు షేర్ చేస్తూ 'ఒరిజినల్ కంటే బెటర్‌గా ఉంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. అంటే వెంకటేష్ కంటే ధనుష్ బాగా చేశాడని పోస్టులు పెడుతున్నారు.

ఇక ఈ పోస్టులు చూసిన వెంకీ ఫ్యాన్స్, టాలీవుడ్ ఆడియన్స్ ఘాటుగా బదులిస్తున్నారు. ధనుష్ గొప్ప నటుడే కానీ ఎమోషనల్ సీన్ల విషయానికొస్తే వెంకీ దరిదాపుల్లో కూడా ఏ హీరో నిలబడలేడంటూ పోస్టులు పెడుతున్నారు. ఇలా టాలీవుడ్ అంతా వెంకటేష్ వైపు నిల్చుంటే ధనుష్ ఫ్యాన్స్ వాళ్లతో ట్విట్టర్‌లో చిన్న సైజు యుద్ధమే చేస్తున్నారు. ధనుష్ అసురన్ సినిమాని వెంకటేష్ నారప్పగా రీమేక్ చేసి చెడగొట్టారంటూ పోస్టులు పెడుతున్నారు. మరోవైపు సూర్య చేసిన 'కాక కాక' చిత్రాన్ని ఘర్షణగా తీసి పాడు చేశారంటూ ఇష్టమొచ్చినట్లు పోస్టులు చేస్తున్నారు. ఇక వీటికి వెంకీ ఫ్యాన్స్ దీటుగా బదులిస్తున్నారు. నారప్పలో యాక్టింగ్ పరంగా వెంకీ సూపర్‌గా చేశారని.. అలానే కాక కాకలో సూర్య కంటే ఆ పాత్ర ఘర్షణలో వెంకీకే సూట్ అయిందంటూ పోస్టులు చేస్తున్నారు. ఇలా ధనుష్ వెంకీగా మొదలైన ఈ వివాదం.. కోలీవుడ్ టాలీవుడ్‌గా నడుస్తోంది. తమిళ తంబీలకి తగ్గేదేలే అంటూ రిప్లయ్ ఇస్తున్నారు మన ఆడియన్స్.

బాలకృష్ణకి పద్మభూషణ్ అవార్డు రావడంపై ఆయన ఫ్యాన్స్ చాలా ఆనందపడ్డారు. ఇప్పటికే రాజకీయ, సినీ ప్రముఖులు చాలా మంది ఆయనకి శుభాకాంక్షలు కూడా చెప్పారు. ఇక బాలకృష్ణకి అవార్డు రావడంతో ఆయన చెల్లెలు నారా భువనేశ్వరి హైదరాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో తాజాగా ఓ పార్టీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాలయ్యని కూర్చోబెట్టి సరదాగా కొన్ని ప్రశ్నలు అడిగి ఆటపట్టించారు పురంధేశ్వరి, భువనేశ్వరి. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా పాల్గొన్నారు.

అలానే మ్యూజిక్ డైరెక్టర్ తమన్, డైరెక్టర్లు అనిల్ రావిపూడి, మలినేని గోపీచంద్ కూడా ఈ పార్టీలో కనిపించారు. ఇక మీరు ఇప్పటివరకూ యాక్ట్ చేసిన హీరోయిన్లలో మీకు బాగా నచ్చిన ఒకరి పేరు చెప్పండి అంటూ భువనేశ్వరి అడిగారు. దీనికి బాలయ్య ఏం చెప్పారంటే?

ఈ ప్రశ్నకి సమాధానం చెప్పేందుకు బాలయ్య కాస్త ఇబ్బంది పడ్డారు. ఎవరి పేరు చెప్పినా వాళ్లతో మళ్లీ ఎఫైర్లు ఉన్నాయని అంటారు.. ఎందుకొచ్చింది అంటూ దాటవేశారు బాలయ్య. అయినా సరే నేనేం అనుకోను.. అర్థం చేసుకుంటాను ఒక్క పేరు మాత్రం


# ఇష్టమైన హీరోయిన్ ఎవరు..





చెప్పు అంటూ అన్నయ్యని మళ్లీ ఇరికించారు భువనేశ్వరి. ఇంతలో ఎవరో కింద నుంచి 'వసు' (బాలయ్య భార్య) అంటూ అరిచారు. దీనికి అందరూ నవ్వుతుంటే వాళ్లు చెప్పినంత మాత్రాన వసుంధర పేరు చెప్తానా.. నువ్వు సినిమాలో అనలేదు కదా అయినా ఈ ప్రపంచమే ఒక వేదిక.. అందులో అందరం పాత్రధారులే.. కనుక వసుంధర కూడా నటే." అంటూ బాలకృష్ణ అన్నారు. అయినా కూడా వదలకపోయేసరికి చివరికి తన మనసులో మాట చెప్పారు బాలయ్య. తనకి బాగా ఇష్టమైన హీరోయిన్ విజయశాంతి అంటూ బదులిచ్చారు. అలానే ఇంకో ఇద్దరి పేర్లు కూడా చెప్పాలంటూ అడగ్గా రమ్యకృష్ణ, సిమ్రాన్ అంటూ చెప్పారు బాలయ్య. నిజానికి విజయశాంతి-బాలయ్య కాంబో అప్పట్లో ఓ ఊపు ఊపేసింది. విజయశాంతి-బాలయ్య మధ్య అప్పట్లో రూమర్స్ కూడా గట్టిగానే వచ్చాయి. వీరిద్దరూ కలిసి దాదాపు 17 సినిమాలు చేశారు. కథానాయకుడు, పట్టాభిషేకం, ముద్దుల క్రిష్ణయ్య, దేశోద్ధారకుడు, అపూర్వ సహోదరులు, భార్గవ రాముడు, మువ్వగోపాలుడు, భానుమతి గారి మొగుడు, భలే దొంగ, ముద్దుల మావయ్య.. ఇలా వీళ్ల కాంబోలో వచ్చిన చిత్రాల్లో దాదాపు 90 శాతం సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. టాలీవుడ్‌లోని బ్లాక్ బస్టర్ కాంబోల్లో బాలయ్య-విజయశాంతి జోడీ కూడా ఒకటి.

# 'పుష్ప 2' రీలోడెడ్ వెర్షన్ చూసి ఏడ్చేసిన అల్లు శిరీష్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన సినిమా 'పుష్ప 2: ది రూల్'. మూడేళ్ళ క్రితం వచ్చిన 'పుష్ప: ది రైజ్' చిత్రానికి సీక్వెల్ ఇది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎన్నో రికార్డులు బ్రేక్ చేసింది.. కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టించింది. ఇటీవలే రీలోడెడ్ వెర్షన్ ను ఓటీటీలో రిలీజ్ చేయగా.. ఆడియన్స్ నుంచి అనూహ్య స్పందన లభించింది. అయితే ఈ వెర్షన్ చూసి ఏడ్చేశానని హీరో అల్లు శిరీష్ తెలిపారు.

గతేడాది డిసెంబర్ ఫస్ట్ వీక్ లో 'పుష్ప 2: ది రూల్' సినిమా థియేటర్లలో విడుదలైంది. దీనికి అదనంగా మరో 20 నిమిషాలు ఫుటేజీని జోడించి, సంక్రాంతి తర్వాత రీలోడెడ్ వెర్షన్ ను రిలీజ్ చేసారు. ఈ క్రమంలో మరో 4 నిమిషాలు యాడ్ చేసి నెట్ ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా ఈ మధ్యనే స్ట్రీమింగ్ చేసారు. బన్నీ సోదరుడు అల్లు శిరీష్ తాజాగా ఓటీటీలో ఈ సినిమా చూసి, ఇన్స్టాగ్రామ్ లో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. థియేట్రికల్ వెర్షన్ లో మిస్సయిన లింక్స్ అన్నిటినీ కవర్ చేసారని అన్నారు.

'పుష్ప 2' క్లైమాక్స్ లో పుష్పరాజ్ తన ఇద్దరు స్టెప్ బ్రదర్స్ ని పట్టుకొని ఏడుస్తున్న సన్నివేశాన్ని ఫోటో తీసి అల్లు శిరీష్ ఇన్స్టా స్టోరీలో పంచుకున్నారు. "రీలోడెడ్ వెర్షన్ చాలా హై ఇచ్చింది. సినిమా చివరి వరకూ కన్నీళ్లు వచ్చాయి. థియేట్రికల్ వెర్షన్ లో మిస్ అయిన లింక్స్ అన్నీ ఇక్కడ కవర్ చేయబడ్డాయి" అని పోస్ట్ లో రాసుకొచ్చారు. ఇది ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. 'పుష్ప 2' చిత్రం ముందుగా 3 గంటల 20 నిమిషాల నిడివితో థియేటర్లలోకి వచ్చింది. ఫైనల్ గా ఓటీటీలోకి వచ్చేసరికి ఈ సినిమా రన్ టైం 3 గంటల 40 నిమిషాలు అయింది. ఇటీవల కాలంలో ఇదే అతి పెద్ద తెలుగు సినిమా. 1977లో వచ్చిన 'దాన వీర సూర కర్ణ' చిత్రం ఇప్పటి వరకూ 3 గంటల 46 నిమిషాలతో లాంగెస్ట్ తెలుగు మూవీగా చరిత్రకెక్కింది. ఇప్పుడు 'పుష్ప 2: ది రూల్' రీలోడెడ్ వెర్షన్ రెండో స్థానంలో నిలిచింది. లవకుశ, సువర్ణ సుందరి, పాండవ వనవాసం, పాతాళ భైరవి లాంటి అలనాటి క్లాసిక్ మూవీస్ రన్ కూడా 'పుష్ప 2' కంటే తక్కువే ఉండటం గమనార్హం.

'పుష్ప 2' సినిమాలో అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. ఫహాద్ ఫాజిల్, జగపతిబాబు, రావు రమేష్, సునీల్, అనసూయ భరద్వాజ్, జగదీష్, అజయ్, బ్రహ్మాజీ, ఆడుకాలం నరేన్, జగదీశ్, మైమ్ గోపి, శ్రీతేజ్, తారక్ పొన్నప్ప తదితరులు కీలక పాత్రలు పోషించారు. శ్రీలీల స్పెషల్ సాంగ్ లో ఆడిపాడింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి క్యూబా సినిమాటోగ్రఫీ నిర్వహించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నవీన్ ఎర్నేని, వై.రవి శంకర్ భారీ బడ్జెట్ తో నిర్మించారు. బాక్సాఫీస్ దగ్గర రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది.

టాలీవుడ్ లో క్యారక్టర్ ఆర్టిస్టుగా కెరీర్ ప్రారంభించి, హీరోగా నిలదొక్కున్న వారిలో సిద్ధూ జొన్నలగడ్డ ఒకరు. 'గుంటూరు టాకీస్' సినిమాతో జనాల దృష్టిలో పడిన సిద్ధూ.. ఆ తర్వాత సురేశ్ ప్రొడక్షన్స్ లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' అనే మూవీ చేసాడు. డైరెక్ట్ ఓటీటీలో విడుదలైన ఈ సినిమా యూత్ ఆడియన్స్ కి బాగా నచ్చేసింది. అయితే ఓటీటీలో వచ్చిన ఐదేళ్లకు ఇప్పుడు ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురావడానికి నిర్మాత రానా దగ్గుబాటి ప్లాన్ చేసారు.

'డీజే టిల్లు' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో క్రేజీ హీరోగా మారిపోయాడు సిద్ధూ జొన్నలగడ్డ. 'టిల్లు స్క్వేర్' చిత్రంతో 100 కోట్ల మైల్ స్టోన్ క్లబ్ లో చేరిపోయాడు. ప్రస్తుతం పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ లో నటిస్తున్నారు. అయితే కెరీర్ స్టార్టింగ్ లో అతను హీరోగా నటించిన చిత్రాల్లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' ఒకటి. దగ్గుబాటి రానా సమర్పణలో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్.. 2020 కోవిడ్ పాండమిక్ టైంలో డైరెక్ట్ ఓటీటీలో రిలీజయింది. అయితే దాదాపు ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ఈ చిత్రాన్ని టైటిల్ చేంజ్ చేసి థియేటర్లలో విడుదల చేయబోతున్నారు.

'క్షణం' ఫేమ్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' సినిమా తెరకెక్కింది. ఇందులో సిద్ధూ జొన్నలగడ్డ సరసన శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి వంటి ముగ్గురు అందాల భామలు హీరోయిన్లుగా నటించారు. సురేష్ ప్రొడక్షన్స్, వయాకామ్ 18 స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. థియేటర్లలో రిలీజ్ చెయ్యాలనే ఉద్దేశ్యంతోనే ఈ సినిమా తీశారు కానీ, కరోనా కారణంగా నేరుగా డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లో విడుదల చేయాల్సి వచ్చింది. నెట్ ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా 2020 జూన్ 25వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయబడింది. ఆ తర్వాత ఆహా ఓటీటీలోకి వచ్చింది. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

# టైటిల్ మార్చేసి రిలీజ్ చేస్తున్న సిద్ధూ జొన్నలగడ్డ



'డీజే టిల్లు'తో సిద్ధూ యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఏర్పడటంతో, ఆడియన్స్ అతని పాత సినిమాలను ఓటీటీలో చూడటం ప్రారంభించారు. వాటిల్లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' మూవీ విపరీతంగా ఆకట్టుకుంది. ఇలాంటి డిఫరెంట్ రోమ్ కామ్ ని బిగ్ స్క్రీన్ మీద ఎక్స్పీరియన్స్ చేయాలని సినీ ప్రియులు తరచుగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లకు సినిమాని థియేట్రికల్ రిలీజ్ కు రెడీ చేసారు. 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే పేరుతో వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. "టైటిల్ ఎందుకు మార్చామో అడగకండి. 'ఇట్స్ కాంప్లికేటెడ్' అంతే! ఊహించని డ్రామాతో ఫైనల్ గా ఈ ఫిబ్రవరి 14న థియేటర్లలో విడుదల అవుతుంది. మీ ప్రియమైన వారిలో ఒకరు లేదా ఇద్దరితో కలిసి సినిమా చూడండి" అని రానా ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా ఓ స్పెషల్ అనౌన్స్ మెంట్ వీడియోని షేర్ చేసారు. రానా, సిద్ధూ జొన్నలగడ్డ, రవికాంత్.. ఫన్నీ సంభాషణతో కూడిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో తనతో మరో సినిమా చేయమని రవికాంత్ అడగ్గా.. రానా దగ్గుబాటి నిర్మాతగా ఉంటే తాను చేయనని సిద్ధూ చెబుతాడు. రానా సినిమాని థియేటర్లలో రిలీజ్ చేయడని, ఇంగ్లీష్ పండుగైన వాలెంటైన్స్ డేకి 'ఇట్స్ కాంప్లికేటెడ్' చిత్రాన్ని విడుదల చేస్తే అప్పుడు తన బ్యానర్ లో మరో మూవీ చేస్తానని అంటాడు. థియేట్రికల్ రిలీజ్ చేయడమే కాదు, 'స్టార్ బాయ్' అనే ట్యాగ్ కూడా వేస్తానని రానా చెబుతాడు. అలా అయితే హీరోయిన్లతో కలిసి మూవీ ప్రమోషన్స్ చేయడానికి కూడా రెడీ అని సిద్ధూ బదులిస్తాడు. రెండు ఓటీటీలలో స్ట్రీమింగ్ చేయడం ఇల్లీగల్ అని, పాత టైటిల్ అసలు తమకు గుర్తే లేదంటూ సరదాగా సాగిన ఈ వీడియో ఆకట్టుకుంటోంది. యూత్ ఆడియన్స్ టార్గెట్ గా, పేరు మార్చుకొని మరీ వస్తోన్న 'కృష్ణ అండ్ హిజ్ లీలా' సినిమాకి ఎలాంటి ఆదరణ లభిస్తుందో చూడాలి.

# గోవాలో టాలీవుడ్ నిర్మాత ఆత్మహత్య..



టాలీవుడ్ నిర్మాత కృష్ణ ప్రసాద్ గోవాలో ఆత్మ హత్య చేసుకున్న ఘటన అందరినీ కదిలిస్తోంది. డ్రగ్స్ కేసు లోనూ ఇతగాడు ఇది వరకు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఇతను గోవాలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మీద సుప్రిత స్పందించింది. చనిపోయిన వ్యక్తిని తల్చుకుని కన్నీరు మున్నీరు అవుతోంది. ఈమేరకు సుప్రిత వేసిన పోస్ట్ అందరినీ కదిలిస్తోంది.

టాలీవుడ్ నిర్మాత కృష్ణ ప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నారనే వార్త ఒక్కసారిగా వైరల్ అవుతోంది. గోవాలో నిర్మాత కృష్ణ ప్రసాద్ సూసైడ్ చేసుకున్నాడని మీడియాలోనూ వార్తలు వస్తున్నాయి. ఇది వరకు డ్రగ్స్ కేసులోనూ అరెస్ట్ అయ్యాడని అంటున్నారు. ఇక కృష్ణ ప్రసాద్ గురించి ఇతర వివరాలు ఎవ్వరికీ అంతగా తెలియడం లేదు. అసలు ఇంతకీ ఇతను ఏ సినిమాలు చేశాడు? ఇంత వరకు తీసిన సినిమాలేవైనా బయటకు వచ్చాయా? అన్నది కూడా తెలియడం లేదు. కానీ తాజాగా సుప్రిత ఈ వ్యక్తి గురించి వేసిన పోస్ట్ మాత్రం అందరినీ కదిలిస్తోంది.

సొసైటీ ఫెయిల్డ్ హియర్ అంటూ బ్రోకెన్ హార్ట్ ఎమోజీని పెట్టి పోస్ట్ వేసింది. జీవితాంతం నిన్ను మిస్ అవుతూనే ఉంటాం అన్నా.. నా బాధలు ఎవరికి చెప్పుకోవాలి.. నీ బాధలు వినడానికి నేను లేకుండా చేశావ్ కదా అన్నా.. ఈ సోదరి నీకు ఎల్లప్పుడూ అండగానే ఉంటుందన్నా.. ప్లీజ్ త్వరగా తిరిగి రా అన్నా.. మిస్ యూ కేపీ అన్నా.. నువ్వు ఎక్కడున్నా టైగరే అంటావు గా.. నీ ఆత్మకు శాంతి కలగాలి అన్నా.. అంటూ సుప్రిత వేసిన పోస్ట్ అందరినీ కదిలిస్తోంది. మరి ఈ కృష్ణ ప్రసాద్‌కి సుప్రితకి ఎక్కడ ఎలా పరిచయం ఏర్పడిందని తెలియడం లేదు. ఇక సురేఖా వాణి సైతం ఈ వార్త మీద స్పందిస్తుందో చూడాలి. కృష్ణ ప్రసాద్ డ్రగ్స్ కేసులోనూ అరెస్ట్ అవ్వడం అందరికీ తెలిసిందే. ఇక అప్పులు, ఇతర ఆర్థిక సమస్యలు, ఈ డ్రగ్స్ కేసులతో డిప్రెషన్‌లోకి వెళ్లి ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉంటారని అంతా అనుకుంటున్నారు.

సుప్రిత ప్రస్తుతం సిల్వర్ స్క్రీన్ మీదకు వచ్చేందుకు రెడీ అవుతోంది. అమర్ దీప్‌తో కలిసి సుప్రిత ఓ మూవీని చేస్తోంది. అది కంప్లీట్ కాక ముందే మరో ప్రాజెక్టుని కూడా రెడీగా పెట్టినట్టుగా సమాచారం. వరుసగా చిత్రాలు చేస్తూ సుప్రిత ఇక సిల్వర్ స్క్రీన్ మీద సత్తా చాటాలని గట్టిగానే ఫిక్స్ అయిందనిపిస్తోంది.

# నా తప్పే.. క్షమించండి...



టాలీవుడ్ లో కలర్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ తో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కృష్ణ వంశీ. గతంలో 'గులాబీ' 'నిన్నే పెళ్లాడతా', 'సింధూరం', 'అంతఃపురం', 'మురారి', 'ఖడ్గం', 'చందమామ' లాంటి మెమరబుల్ మూవీస్ తీశారు. గత కొన్నేళ్లుగా ఆశించిన విజయాలు అందుకోలేకపోతున్నారు. ఇక తాజాగా ట్విట్టర్ ఎక్స్ లో చిట్ చాట్ నిర్వహించిన వంశీ.. ఫ్యాన్స్ అడిగే ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. భక్తి సినిమాలో హీరోయిన్ ని గ్లామర్ రోల్ లో చూపించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు.

తెలుగు ప్రేక్షకులకు క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ వంశీ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. కుటుంబ కథా చిత్రాలతో టాలీవుడ్ లో తనకంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. ఈ క్రమంలో ఎన్నో ఘన విజయాలు సాధించారు. అయితే గత కొన్నేళ్లుగా ఆయన తెరకెక్కించిన సినిమాలేవీ బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆడలేదు. వైవిధ్యమైన కథలు, విభిన్నమైన జోనర్స్ ట్రై చేస్తున్నా వర్కౌట్ అవ్వడం లేదు. దీంతో కాస్త గ్యాప్ తీసుకున్న దర్శకుడు.. సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు అభిమానులతో టచ్ లో ఉంటున్నారు. తాజాగా ట్విట్టర్ లో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలు ఇచ్చారు.

కృష్ణవంశీ నుంచి సినిమా వచ్చి దాదాపు రెండేళ్లు దాటిపోవడంతో, ఆయన త్వరలోనే మంచి చిత్రంతో రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కంప్లీట్ హర్రర్ జోనర్ లో ఓ మూవీ చేస్తే చూడాలని ఉందంటూ ఓ అభిమాని కామెంట్ పెట్టారు. దీనికి దర్శకుడు స్పందిస్తూ.. "నాకు కూడా హారర్ ఫిలిం చేయాలని చాలా ఇంట్రెస్ట్ ఉంది. చేద్దాం. వేరే లెవల్ లో ట్రై చేద్దాం. కొంచం టైం పడుతుంది" అని అన్నారు. అలాగే ఓ రాబరీ సినిమా కూడా చేయాలని మరో ఫ్యాన్ కోరగా.. "తప్పుని గొప్పగా కీర్తించకూడదు. అలాంటి సినిమాలు నేను చేయలేను.. చేయను కూడా. సినిమా అనేది ప్రజల మనస్సులలో తప్పుడు ఆలోచనలను రేకెత్తించకూడదు అని నేను భావిస్తున్నాను" అని బదులిచ్చారు.

'శ్రీ ఆంజనేయం' లాంటి భక్తి సినిమాలో హీరోయిన్ ఛార్మీని ఎందుకు అలా చూపించారు? అని మరో నెటిజన్ ప్రశ్నించగా.. అది తన తప్పేనని కృష్ణ వంశీ సమాధానమిచ్చారు. "తప్పేనండీ... క్షమించండి.. తీరని సమయాలు తీరని చర్యలు తీరని పనులు" అని రాసుకొచ్చారు. నితిన్, ఛార్మీ కౌర్ జంటగా కృష్ణవంశీ తెరకెక్కించిన చిత్రం 'శ్రీ ఆంజనేయం'. రెండు దశాబ్దాల క్రితం వచ్చిన ఈ ఫాంటసీ మూవీ ఫ్లాప్ అయింది. ముఖ్యంగా ఇందులో ఛార్మీ పాత్రను తీర్చిదిద్దిన విధానంపై అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. ఒక భక్తి సినిమాలో 'పూలగుమగుమ' లాంటి పాట పెట్టడం ఏంటని, దీంట్లో హీరోయిన్ గ్లామర్ డోస్ శృతిమించిందని దర్శకుడిని ట్రోల్ చేసారు. అయితే అలా చూపించడం తన తప్పేనని ఇన్నేళ్లకు అంగీకరించారు.

రామ్ గోపాల్ వర్మ శిష్యుడైన కృష్ణ వంశీ.. 1995లో 'గులాబీ' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. 'నిన్నే పెళ్లాడతా', 'సింధూరం', 'అంతఃపురం', 'సముద్రం', 'మురారి', 'ఖడ్గం', 'డేంజర్', 'రాఖీ', 'చందమామ', 'మహాత్మా' వంటి ఎన్నో మంచి సినిమాలకు ప్రేక్షకులకు అందించారు. అయితే 2011 తర్వాత వచ్చిన 'మొగుడు', 'పైసా', 'గోవిందుడు అందరివాడేలే', 'నక్షత్రం' లాంటి చిత్రాలు డిజాస్టర్లుగా మారాయి. ఆరేళ్ళ విరామం తర్వాత తీసిన 'రంగమార్తాండ' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది కానీ, కమర్షియల్ గా సక్సెస్ సాధించలేదు. ప్రస్తుతం ఎనిమిది తొమ్మిది కథలు రాస్తున్నాని, అవన్నీ ప్రాసెస్ లో ఉన్నాయని దర్శకుడు చెబుతున్నారు.